# SAMPLE QUESTION PAPER (2017-18)
# for the Board Exams March / April - 2018
# తెలుగు
# TELUGU

**Class: X** | **(Code:007)** | **Marks: 80** | **Time : 3Hrs**

## భాగం – ఎ (SECTION - A)

**1)** **ఈ క్రింది గద్యమును చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను ఎన్నుకొని వ్రాయండి.** **5×2=10**

భారతీయ భాషా కుటుంబాల్లోనే కాక, ప్రపంచ భాషా కుటుంబాల్లో అతిపెద్ద భాషా కుటుంబం ద్రావిడ భాషా కుటుంబం. ఈ ద్రావిడ భాషా కుటుంబం ముఖ్యంగా దక్షిణ భారతదేశం అంతటా వ్యాపించి వుంది. దాదాపు 4 వేల సంవత్సరాల ప్రాచీన సుదీర్ఘ చరిత్ర వుంది. 23 భాషలతో, ఇంచుమించు 24 కోట్ల జనాభాతో విలసిల్లుతుంది. ద్రావిడ భాషా కుటుంబంలో తెలుగుభాష చాలా విశిష్టమైంది. భారతదేశంలో మాట్లాడే వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో తెలుగు భాష ప్రముఖ స్థానం ఆక్రమించింది.

పాశ్చాత్యులు, తెలుగు భాష గొప్పతనాన్ని గూర్చి వేనోళ్ళ పొగిడారు. మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని, పద్యాల్ని, ఇతర రచనల్ని వెలుగులోకి తెచ్చారు. నిఘంటువుల్ని, వ్యాకరణ గ్రంథాల్ని స్వయంగా రాశారు. పరిష్కృత ప్రతులు తయారుచేసి ముద్రించారు. తెలుగు భాషకు వీరు చేసిన సేవ అనన్య సామాన్యం. తెలుగు భాషకు అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్ఠలు తెచ్చింది పాశ్చాత్యులే అన్న విషయం మనం మరచిపోకూడదు.

తెలుగుభాషకున్న విశిష్టతను బట్టి, శ్రుతి మాధుర్యాన్ని బట్టి పాశ్చాత్యులు ఈ భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' గా ప్రస్తుతించారు. భారతీయ భాషల్ని విపులీకరిస్తూ జె.టి.యస్. హాల్డేన్ "తెలుగు భాషకు, అత్యంత సమన్వయ శక్తి వున్నదనీ, దీనికి విభిన్న స్రవంతుల్ని తనలో లీనం చేసుకొనే సమర్థత వున్నదని కొనియాడాడు". సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు "దేశ భాషలందు తెలుగు లెస్స" అని కొనియాడాడు. యావత్ భారతదేశంలో సంగీతానికి అనువైన చక్కని అజంత భాష తెలుగు. క్రీస్తు పూర్వం హాలుని "గాథా సప్తశతి" రచనా కాలానికే, తెలుగా భాష వాడుకలో వున్నట్లు చారిత్రక సాహిత్య పరిశోధనల ద్వారా తేటతెల్లమవుతుంది.

ప్రశ్నలు:

**i) మరుగున పడిన అనేక తెలుగు కావ్యాల్ని పద్యాల్ని తెలుగులోకి తీసుకు వచ్చింది ఎవరు?**

అ) ప్రాచ్యులు

ఆ) పాశ్చాత్యులు

ఇ) చోళులు

ఈ) శాతవాహనులు

**ii) హాలుడు వ్రాసిన గ్రంథమేది?**

అ) పూర్వగాథాలహరి

ఆ) గాథా సప్తశతి

ఇ) శబ్దరత్నాకరం

ఈ) సౌందర్య లహరి

**iii) భారతీయ భాషలను విపులీకరిస్తూ తెలుగు భాషకు అత్యంత సమన్వయ శక్తి కలదని కొనియాడినది ఎవరు?**

అ) సి.పి.బ్రౌన్

ఆ) శ్రీ కృష్ణదేవరాయలు

ఇ) జె.టి.యస్.హాల్డేన్

ఈ) జార్జి గ్రియర్సన్

**iv) ప్రపంచ భాషా కుటుంబాల్లో అతి పెద్ద భాషా కుటుంబం ఏది?**

అ) ఇండోయూరోపియన్ భాష

ఆ) ద్రవిడ భాష

ఇ) సంస్కృత భాష

ఈ) టిబెటో బర్మన్ భాష

**v) వివిధ ద్రావిడ, ద్రావిడేతర కుటుంబ భాషల్లో ప్రముఖ స్థానం ఆక్రమించిన భాష ఏది?**

అ) తెలుగు

ఆ) కన్నడం

ఇ) తుళు

ఈ) తమిళం

## భాగం - బి (SECTION - B)

**2) క్రింద విషయాన్ని వివరిస్తూ లేఖ వ్రాయండి.** **1×5=5**

తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు చెందిన 'చైతన్య' సమాజంలో అత్యంత సమస్యగా మారిన రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ రోడ్డురవాణాశాఖ అధికారికి రాస్తున్నట్లు లేఖ వ్రాయుము.

**3) క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి (200) రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** **1×8=8**

i) ప్రపంచ శాంతి

ii) జలవనరుల సంరక్షణ

iii) మాతృభాషలో విద్యాబోధన

iv) అంతరిక్ష విజ్ఞానం

## భాగం - సి (SECTION - C)

**4) క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువనీయబడిన ప్రశ్నలకు క్రింది జవాబులలో సరియైనదానిని ఎన్నుకొని వ్రాయండి.** **4×1=4**

**జాతి శిరస్సు నెత్తికొని క్ష్మాతలవీధిని గౌరవాన హుం**

**i) పై పాదం ఏ పద్యానికి చెందినది.**

అ) ఉత్పలమాల

ఆ) చంపక మాల

ఇ) మత్తేభం

ఈ) శార్దూలం

**ii) పై పాదంలోని గణాలు తెల్పుము**

అ) మ, స, జ, స, త, త, గ

ఆ) భ, ర, న, భ, భ, ర, వ

ఇ) స, భ, ర, న, మ, య,వ

ఈ) న, జ, భ, జ, జ, జ, ర

**iii)** **పై పాదంలో యతి మైత్రి గల అక్షరాలు**

అ) జా – ల

ఆ) తి – త

ఇ) జా – క్ష్మ

ఈ) జా – గౌ

**iv)** **పై పాదంలోని మొత్తం అక్షరములెన్ని?**

అ) 20

ఆ) 21

ఇ) 19

ఈ) 18

**5)** **క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని వ్రాయండి.** **2×1=2**

**i)** **బ్రహ్మవిష్ణు మహేశ్వరులు సృష్టిస్థితి లయకారులు**
**ఇందులోని అలంకారాన్ని గుర్తించుము.**

అ) ఉపమాలంకారం

ఆ) అతిశయోక్తి అలంకారం

ఇ) యధాసంఖ్యాలంకారం

ఈ) అర్ధాంతరన్యాసాలంకారం

**ii)** **అర్థాంతరన్యాసాలంకార లక్షణం**

అ) సామాన్యం చేత విశేషాన్ని పోల్చడం

ఆ) విశేషాన్ని సామాన్యం చేత సమర్థించడం

ఇ) ఉపమేయ ఆదిక్యతను పెంచడం

ఈ) పైవన్నీ

**6)** **క్రింది ప్రశ్నలకిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి.** **4×1=4**

**i)** **కర్మధారయమునందు తత్సమ శబ్దంబులకు ఆలుశబ్దములు పరమయునపుడు అత్వంబునకుత్వంబూ రుగాగమంబగు ఈ సూత్రానికి ఉదాహరణ**

అ) బాలెంతరాలు

ఆ) ఉపాధ్యాయురాలు

ఇ) జవరాలు

ఈ) పైవన్నీ

**ii)** **త్రికములనగానేమి**

అ) ఏ, ఓ, అర్

ఆ) ఆ, ఈ, ఏ

ఇ) అ, ఇ, ఎ

ఈ) య, వ, ర

**iii)** **ద్విరుక్తటకార సంధికి ఉదాహరణ**

అ) పిట్టపిడుగు

ఆ) చిట్టచివర

ఇ) కట్టెదురు

ఈ) చిగురాకు

**iv)** **తెలుగు మీది సంస్కృత పరుషములకు గసడదవలు రావు పై సూత్రానికి ఉదాహరణ**

అ) వాడుగొట్టె

ఆ) వాడు చక్రపాణి

ఇ) వాడుసనియె

ఈ) పైవన్నీ

**7)** **క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **2×1=2**

**i)** **బహుర్వీహి సమాసమునకు ఉదాహరణ**

అ) శాశోపశాఖలు

ఆ) త్రినేత్రములు

ఇ) దశకంఠములు

ఈ) దశకంఠుడు

**ii)** **విగ్రహవాక్యమనగా ఏమి?**

అ) సమాసంలో లోపించిన క్రియలు కలిపిరాయుట

ఆ) సమాసంలో లోపించిన విభక్తులు కలిపి రాయుట

ఇ) సమాసంలో లోపించిన విశేషణాలు కలిపి రాయుట

ఈ) సమాసంలో లోపించిన విశేష్యాలు కలిపి రాయుట

**8)** **క్రింది జాతీయాలలో రెండింటికి అర్థం రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి.** **2×2=4**

i) పరుశురామప్రీతి

ii) తామరతంపర

iii) ఎముకలేని చెయ్యి

iv) మిన్నందుకొను

**9)** **క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి.** **2×1=2**

i) మంత్రాలకు చింతకాయలు రాలవు

ii) ముంజేతి కంకణానికి అద్దమేల?

iii) జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల

iv) ఏరుదాటి తెప్పతగలేసినట్లు

**10)** **క్రింది పదాలకు సరైన పర్యాయ పదాలు ఎన్నుకొని వ్రాయుము.** **2×1=2**

**i)** **కౌముది**

అ) కలువ, తామర

ఆ) వెన్నెల, చంద్రిక

ఇ) కైరవం, జ్యోత్స్న

ఈ) చీకటి, చంద్రిక

**ii)** **పక్షి**

అ) ఖగము, విహంగము

ఆ) పక్షము, దెస

ఇ) విహంగము, చేలం

ఈ) జాహ్నవి, ఖగము

## భాగం - డి (SECTION - D)

**11)** **క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి.** **1×4=4**

i) రాజధానిగా వెలుగొందిన అమరావతి గొప్పతనాన్ని విశ్లేషించండి.

ii) "ఈ స్త్రీలందరు ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంతమూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి" అనడంలో పీఠికాకర్తల ఆంతర్యం ఏమిటి?

**12) క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1×2=2**

i) పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని వివరిస్తూ రాయండి.

ii) "బాబూ! ఈ వయస్సులో చదువుకుంటే ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు" ఈ వాక్యం గురించి మీ అభిప్రాయాల్ని రాయండి.

**13) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6**

i) ఏంవాయ్ బడుద్దాయ్! మూడు నెలలు నిండాయి ఇంకా ఎగిరే ప్రయత్నాలేం లేవా?

ii) అనృతమాడుటకంటే మౌనం మేలు

iii) అన్నాయ్! ఈ లెక్క చెప్పి పడుకోకూడదూ!

iv) మీరెక్కడున్నా, నేనెక్కడున్నా తమపాదాలను ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.

**14) క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయండి. 1×7=7**

i) పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనజేసి, యన్నమున్
పెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ; దరిగొండనృసింహ! దయాపయోనిధీ!

ii) ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడు సంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రరముల్ తాపసుల్!

**15) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×4=4**

i) మాతృభావన పాత్ర ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

ii) మాణిక్య వీణ కవితా సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

**16) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి 2×3=6**

i) కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగడండఖండమమరె

ii) బలిచక్రవర్తి ఇంటివాకిలా అన్నట్లున్నది.

iii) మోడులు చిగురించేలా పాడటం ఆరంభించిననాడు

iv) సత్కార్యములన్ జేయగా అనువౌబుద్ధి యొసంగు మీ ప్రజకుదేవా!

**17) క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయండి** **2×4=8**

i) శివధనుర్భంగం సన్నివేశాన్ని సొంతమాటల్లో వ్రాయండి.

ii) శ్రీరాముడి ఆజ్ఞమేరకు హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతను చూసి మాట్లాడిన వృత్తాంతం రాయండి.

iii) కైక కోరిన వరములేవి? వాటి పర్యావసానాన్ని వివరించండి.

iv) రామరావణ యుద్ధాన్ని గురించి వివరించండి.

* * *